# చేర్చుకోమంటూనే.. చేర్చుకుంటున్నారు

## రావద్దుంటూనే.. రమ్మంటున్నారు

**కాంగ్రెస్‌కు ఎక్కువయిపోయిన జంపింగ్ జపాంగ్‌లు**

**ఎంపి ఎన్నికల్లో గెలవాలనే లక్ష్యంతో పిసిసి చీఫ్ రేవంత్ వ్యూహాలు**

**బిఆర్ఎస్‌కు నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే దానం నాగేందర్ గుడ్ బై**



హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: బిఆర్ఎస్‌కు మరో షాకక్ష్ తగిలింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. వందరోజుల పాలనతో తన ప్రజాపాలన ఏమిటో చూపిస్తానంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పాలన హామీలతోపాటు అటు పార్టీని కూడా లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తంచేస్తున్నారు. పార్టీలోని చేరికలను ప్రోత్సహిస్తున్నారు. నిన్నమొన్నటివరకూ బిజెపి, బిఆర్ఎస్‌లలో ఉన్న నాయకులు ఇపుడు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూకడుతున్నారు. ఇది రేవంత్‌రెడ్డి వ్యూహామో లేక ఒత్తిళ్లో తెలియదు కానీ చేరికల్లో సీనియర్ నాయకులు సైతం ఉండటం గమనార్హం. చేవెళ్లనుంచి పోటీచేసి గెలిచిన ఎంపి రంజిత్‌రెడ్డి కూడా స్వయంగా వచ్చి పార్టీలో చేరిపోయారు. ఇక పట్నం మహేందర్‌రెడ్డి సరేసరి, తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒకప్పుడు వీరంతా కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారే. కాగా తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కూడా రేవంత్‌రెడ్డిని కలిశారు. అలాగే ఇటీవల కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌తో మల్కాజిగిరి, మేడ్చల్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు భేటీ అయిన సంగతి తెలిసిందే. బిఆర్ఎస్‌లో చక్రం తిప్పిన నాయకులు కూడా ఇపుడు పార్టీలో చేరుతున్నారు. ఇదేవిదంగా మహబూబ్‌నగర్‌కు చెందిన కీలక నాయకుడు బిజెపి ఎంపి జితేందర్‌రెడ్డి కూడా పార్టీలో చేరడం ఆయనకు స్వయంగా సలహాదారు పదవిని కట్టు బెట్టడం వంటివి జరిగిపోతున్నాయి. ఓ పక్క వెన్నుపోట్లు, అంతర్గత కుట్రలను జాగ్రత్తగా గమనిస్తూనే మరోపక్క పార్టీని మరింతగా ఎన్నికల వైపు నడిపించేందుకు పార్టీలో చేరికలను రేవంత్ ప్రోత్సహిస్తున్నారు. అందువల్లనే ఏమో ఇపుడు తలుపులు తెరిస్తే చాలు ఇతర పార్టీల నుంచి గోడలు దూకేసే జంపింగ్ జపాంగ్‌లు కాంగ్రెస్‌కు ఎక్కువయిపోయారు. రాష్ట్రంలో ఉన్న లోక్‌సభా నియోజకవర్గాలన్నింటిలోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాత్రమే గెలవాలన్న ఏకైక లక్ష్యంతో ఇపుడు తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ వ్యూహాలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు తగినట్లుగానే గతంలో రాష్ట్ర మంత్రిగా, గ్రేటర్ అధ్యక్షుడుగా పనిచేసిన దానం నాగేందర్ సేవలను ప్రత్యేకించి గ్రేటర్‌లో విస్తరింపచేయాలనిచూస్తున్నారు. గతంలో దానం హయాంలో గ్రేటర్‌లో పార్టీ వికసించింది. ప్రతినిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లోకి వెళుతూ వచ్చింది. ఇపుడు ఇటీవలి ఎన్నికల్లో కూడా పార్టీకి గ్రేటర్ పరంగానే కొంత నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ సేవలను గ్రేటర్ పరిధిలో వినియోగించుకోవాలని చూస్తున్నారు. అంతేకాకుండా ఆయన్ను సికింద్రాబాద్ లోక్‌సభా స్థానం నుంచి పోటీకి దించితే గెలుపు సులువవుతుందన్న అంచనాలు కూడా కాంగ్రెస్‌పార్టీకి ఉన్నాయి. అదేవిధంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో మల్కాజ్‌గిరి నియోజకవర్గపరిధిలో కాంగ్రెస్ అభ్యర్థిని కూడా సిద్ధం చేసుకున్నారని తెలుస్తోంది. ఏది ఏమైనా పార్టీని ఎన్నికలవైపు మరింత దూకుడుగా నడిపించేందుకు వీలుగా స్వయంగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగి మొత్తం వ్యవహారాలు తనే భుజానవేసుకున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికీ ఆయన మీడియా సమావేశంలో ఒక్కగేటు మాత్రమే తెరిచాం. అన్ని గేట్లు తెరిస్తే ఆవలిపార్టీ మొత్తం ఖాళీ అవుతుంది. మా వ్యూహాలు మాకుంటాయి. మా ఎత్తుగడలు మాకున్నాయి. త్వరలోనే మరికొందరు సీనియర్లు, నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించడాన్ని చూస్తే ఎన్నికల పోలింగ్‌కు ముందే మరికొందరు పార్టీ సీనియర్లు, ఆశావహులు హస్తం అందుకుంటారని తెలుస్తోంది.

### బీమారంగంలో భారతీయ జీవిత బీమారంగం అగ్రగామీ

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: భారతీయ జీవితబీమారంగం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందనిఆ సంస్థ జోనల్ మేనేజర్ ఎల్.కె.శ్యామ్‌సుందర్ అన్నారు. ఆదివారం భారతీయ జీవిత భీమా సంస్థ సౌత్‌సెంట్రల్ జోన్ సికింద్రాబాద్ డివిజన్‌లో అత్యధికంగా ప్రీమియంను సంస్థలో మదుపు చేసి అందరికంటే ఉత్తమ ప్రతిభ కనబర్చిన కౌటికె ఆదిత్యకు అభినందన సభ జరిగింది.

## హైదరాబాద్ పాతబస్తీలో పదవ తరగతి పరీక్షలకు 120 పరీక్షా కేంద్రాలు ఏర్పాట్లు

**పరీక్షలకు హాజరు కానున్న 21435 మంది విద్యార్థులు**

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త: హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్, బహదూర్‌పుర, బండ్లగూడ మండలాల పరిధులలో దాదాపు 21435 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని బహదూర్‌పుర మండలం విద్యాశాఖాధికారి మహ్మద్ ఖాజా ముక్రం, చార్మినార్ మండలం విద్యాశాఖాధికారి ఐ.నెహ్రూ బాబులు వెల్లడించారు. ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలియజేశారు. ప్రతీ రోజు ఉదయం 9.30 గంటలు నుంచి మిగతా సిటీ 3వ పేజీలో



హైదరాబాద్ వార్త

# వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో.. హెచ్ఎండిఎ అధికారుల దొంగాట!

## హెచ్ఎండిఎ నిర్వాకం.. ప్రభుత్వ భూమి ఫలహారం

**బాధ్యతలు మరచిన అధికారులు.. బరితెగించిన అక్రమార్కులు**

**వీళ్లు హద్దులు నిర్ణయించరు.. వాళ్లు హద్దే లేకుండా చెలరేగుతారు**

**ఆరేళ్ల క్రితం అసెంబ్లీని కుదిపేసినా చర్యలు శూన్యం**

**గాలిలో దీపంగా మియాపూర్ భూముల పరిరక్షణ**



సర్వే నెంబర్ 101 ప్రభుత్వం భూమిలో నూతనంగా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణం

మనకెక్కడైనా మారుమూల ప్రాంతంలో చిన్న స్థలమున్నా దాని హద్దుల ప్రకారం కంచె వేసుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. అదే హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో.. వేలకోట్ల విలువచేసే వందల ఎకరాల ప్రభుత్వ స్థలముంటే ఆ స్థలాన్ని కాపాడే బాధ్యతలోవున్న అధికారులు మరెంత అప్రమత్తంగా వుండాలి..? మనకు సమయానికి సాలరీ వస్తే చాలు ప్రజలు ఎలాపోతే మనకేంటి, ఆ ప్రజల భూములు పరులపాలైతే తప్పేంటి అన్నచందంగా వ్యవహరిస్తున్నారు ఘనతవహించిన హెచ్ఎండిఎ అధికారులు. కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని కొందరు అక్రమార్కులు పందికొక్కుల్లా తోడుకుతింటున్నా తమకేమి పట్టనట్లుగా పరోక్షంగా వారికి సహకరిస్తున్నారు. కబ్జాల విషయమై తామే స్వయంగా స్పందించాల్సిందిపోయి ఎన్ని ఫిర్యాదులొచ్చినా బుట్టదాఖలు చేస్తూ అడిగినవారికి కుంటిసాకులు చెబుతున్న వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనమిది.



ప్రభుత్వ స్థలంలో అక్రమంగా అనుమతులు తీసుకొని భారీ నిర్మాణం చేపడుతున్న వైనం

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 17 ప్రభాతవార్త

శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్ జంట సర్వేనెంబర్లు 100,101లలో 545ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. దశాబ్దాల క్రితం కొందరు అధికారులు, కిందిస్థాయి సిబ్బంది చేసిన తప్పిదానికి ఉన్నట్టుండి హక్కుదారులు పుట్టుకొచ్చి ఈ భూముల వ్యవహారం న్యాయస్థానాల వరకు వెళ్లింది. చివరగా 2003వ సంవత్సరంలో హైకోర్టు ఈ భూములు ప్రభుత్వానివేనంటూ స్పష్టమైన తీర్పు ఇచ్చినా, ఆశ చావని బడాబాబులు సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ భూములపై సుప్రీంకోర్టు స్టేటస్‌కో మంజూరు చేయగా అప్పటి ప్రభుత్వం ఈ భూముల పరిరక్షణ బాధ్యతను అప్పటి హుడా చేతిలో పెట్టింది. కాలక్రమంలో హుడా హెచ్ఎండిఎగా రూపాంతరం చెందగా ఆ విభాగం అధికారులే ఈ భూముల పరిరక్షణ బాధ్యతను మోస్తున్నారు. హెచ్ఎండిఎతోపాటు స్థానిక రెవెన్యూ విభాగం సైతం సమిష్టిగా ఈభూముల పరిరక్షణ బాధ్యతలు చేపడుతున్నాయి. ఇదిలా వుండగానే ఆరేళ్ల క్రితం గత ప్రభుత్వ హయాంలో ఇవే భూములపై అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరుగగా ఈవ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఈవ్యవహారం అసెంబ్లీని సైతం కుదిపేయగా వేలకోట్ల ఈ కుంభకోణంలో పాత్రుడైన సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెండ్‌చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోగా అప్పటికైనా కనీసం ఈ భూముల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**బైనెంబర్లతో భాగోతం..** రిజిస్ట్రేషన్ వ్యవస్థలోవున్న లొసుగులను ఆసరాగా చేసుకొని ఈస్థలం చుట్టూ ఉన్న ప్రైవేటు సర్వేనెంబర్లలో ఏర్పాటైన కాలనీల లేఅవుట్‌లకు బైనెంబర్లు వేస్తూ కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకొని ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇవే స్థలాలకు జిహెచ్ఎంసి అధికారులు సైతం అందినకాడికి దండుకుంటూ అనుమతులు మంజూరు చేస్తుండడంతో యధేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈవిషయమై ప్రభాతవార్త గత రెండు దశాబ్దాలుగా కోకొల్లలుగా కథనాలు వెల్లడిస్తూనేవున్నా కంటితుడుపు చర్యగా అక్రమ నిర్మాణాలను కూలగొడుతున్న అధికారులు వెంటనే హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేస్తామని చెబుతూ ఆ తర్వాత అటువైపు చూడటం లేదు. ఇదే అదునుగా కబ్జాదారులు రెచ్చిపోతూ విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భారీ నిర్మాణాలు కూడా చేపడుతున్నారు.

**సర్వే చేయలేదని సాకుగా చూపుతూ..** గతకొన్ని నెలలుగా హెచ్ఎమ్‌డిఎ విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఈభూముల్లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ఈవిషయమై నాలుగు రోజులుగా ప్రభాతవార్త ప్రతినిధి హెచ్ఎండిఎలో బాధ్యతగల అధికారులందరినీ ఫోన్‌లో సంప్రదించగా ఎవరూ అందుబాటులోకి రాలేదు. వాట్సప్‌లో ఫిర్యాదు చేసినా చూసికూడా చూడనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. శుక్రవారం సాయంత్రం అందుబాటులోకి వచ్చిన హెచ్ఎండిఎ ఇన్స్‌పెక్టర్ తిరుపతి తాము సర్వేకోసం కలెక్టరుకు రాశామని, రిపోర్టు వచ్చిన తర్వాతనే చర్యలు తీసుకునే అవకాశముంటుందని తెలిపారు. అయితే ఇక్కడ కబ్జాకు గురైన స్థలాల్లో కొన్ని నిర్మాణం పూర్తయి పెయింట్ వేస్తున్నారని తెలుపగా నేనేం చెయ్యాలి వచ్చి పెయింట్ తూడపాలా అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఈ సమాధానంతోనే తెలుస్తుంది ఆక్రమణదారులకు అధికారుల అండ ఏ స్థాయిలో ఉందన్నది. రెండు దశాబ్దాలకు పైగా తమ ఆధీనంలోవున్న స్థలానికి కనీసం సర్వే చేయించి హద్దులు నిర్ణయించకుండా కబ్జా జరిగిన తర్వాత వాటిపై చర్య తీసుకోమంటే సర్వే చేయలేదని చెప్పడం వింతగావుంది. ముఖ్యంగా కిందిస్థాయి సిబ్బంది ధనదాహం వల్లే ఇలాంటి అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**వారు పక్కనుంటే చాలు**

**వెంటనే కూలుస్తాం: తహసిల్దార్ వెంకారెడ్డి**

ఇక్కడి ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే రిపోర్టు తమవద్ద ఉందని, నిబంధనల ప్రకారం తమ ఆధీనంలోవున్న హెచ్ఎండిఎ అధికారులుగాని, సిబ్బందిగాని ప్రత్యక్షంగా అక్కడుంటే అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకునేందుకు తాము సిద్ధంగా వున్నామని శేరిలింగంపల్లి తహసీల్దారు వెంకారెడ్డి ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. ఈవిషయమై తాను ఇంతకుముందే హెచ్ఎండిఎకు అధికారికంగా ఉత్తరం ద్వారా తెలియపర్చానని, అయినా అక్కడినుంచి సరైన స్పందన రావడంలేదన్నారు. మరోవైపు ఈభూమి పరిరక్షణకోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న జనంకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి తాను ఏడు అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్య తీసుకోవాల్సిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశానన్నారు. హెచ్ఎండిఎ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయని, వారికి ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం ఉండడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి వేలకోట్ల విలువచేసే ప్రజల ఆస్తిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



# కోడ్ కూసింది

## అలా ప్రకటన.. ఇలా తనిఖీలు మొదలు • రూ.50వేలకు మించితే సీజ్

హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: పెళ్లైనా, పేరంటమైనా.. వాహన కొనుగోలు అయినా.. లేదా బ్యాంకుల్లో జమ చేయడానికైనా.. మీరు 50వేలకు మించి పట్టుకొని తిరగొద్దు, తిరిగితే మీ డబ్బు ఖతమే..ఇక నుంచి ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి డబ్బు మీ దగ్గరుంటే సీజ్ చేసేస్తారు. తర్వాత నెత్తి నోరు బాదుకున్నా కానీ మీకు తిరిగి ఇవ్వరు. దానికి పెద్ద ప్రాసెస్ ఉంటుంది. అందుకే డబ్బులను పట్టుకొని తిరగవద్దని పోలీసులు అధికారులు సూచిస్తున్నారు. అధికారుల సూచనల ప్రకారం అత్యవసరంగా ఎవరైనా నగదు తరలిస్తుంటే దానికి సబంధించి పక్కాగా ఆదారాలను వెంటబెట్టుకొని తిరగాలి. బ్యాంకు రసీదులు, దుకాణంలో సరుకులకు చెల్లించే మొత్తానికి సంబంధించి కొటేషన్ తప్పనిసరిగా ఉండాలి. ఆసుపత్రుల్లో డబ్బు చెల్లింపులకు సంబంధించిన రసీదులు ఉండాలి. నగల విషయంలో ఆర్డర్ కాపీ తరలింపు పత్రం కూడా కంపల్సరీ. బ్యాంకులకు నగదు రవాణా చేసే సంస్థలు సాయంత్రం వరకు మాత్రమే నగదు తరలింపునకు అనుమతి ఉంటుంది. ఇంతకీ ఎందుకిలా అంటే అంతా ఎన్నికలు తెచ్చిన తంట అని చెప్పక తప్పదు. ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్న సొత్తును జిల్లా స్థాయిలో ఉంటే కమిటీకి అప్పగిస్తారు. నగదు, నగల తరలింపునకు సంబంధించి పూర్తిస్థాయి అనుమతులు చూపించగలిగితే వాటిని వెనక్కు తెచ్చుకోవచ్చని అధికారులు వివరించారు. లోక్‌సభ ఎన్నికల కోసం రాజధాని పోలీసు విభాగం పూర్తిస్థాయిలో సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన వెలువడిన వెంటనే మూడు కమిషనరేట్లలో తనిఖీలు ప్రారంభించారు. శివారు ప్రాంతాలు, వ్యూహాత్మక రహదారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఇవిగాకుండా ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం మూడు కమిషనరేట్లలో కలిసి 8,290 పోలింగ్ కేంద్రాలున్నాయి. వీటిలో 2వేల దాకా సమస్యాత్మకమైనవి.

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. జూన్ 6తో కోడ్ పూర్తవుతుంది. అంటే మొత్తం 80 రోజుల పాటు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుంది. మే 13న ఎన్నికలు పూర్తయినప్పటికీ, ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఇక బ్యాంకుల నుంచి రూ.లక్ష లేదా అంతకంటే ఎక్కువ విత్‌డ్రా చేసినా, డిపాజిట్ చేసినా ఆ ఖాతాలపై నిఘా ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. రూ.10లక్షల కంటే ఎక్కువ డ్రా చేస్తే వారి సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖ అధికారులకు తెలియజేయాలని ం. పోలీసులు, వివిధ శాఖల అధికారులు జరిపిన తనిఖీల్లో దొరికిన సొమ్మును క్లియర్ చేసేందుకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. సరైన రుజువు చూపితే డబ్బు యజమానికి తిరిగి వస్తుంది.

**కోడ్ నిబంధనలు..**

- రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా రుజువును తీసుకెళ్లాలి. లేకుండా నగదు స్వాధీనం చేసుకుంటారు
- బంగారు, వెండి ఆభరణాలకు కూడా సరైన ఆధారాలు చూపాలన్నారు.




**మద్యం రవాణాపై ఆంక్షలు ఉంటాయి.**

- ఓటర్లను ప్రభావితం చేసేలా కుల, మత వ్యాఖ్యలు చూయకూడదు, పుకార్లు వ్యాప్తి చేయవద్దు. ఓటర్లను బెదిరించి డబ్బులు పంచకూడదు
- ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత అభ్యర్థులు ఆర్థిక గ్రాంట్‌లను ప్రకటించడం నిషేధం
- ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో తాత్కాలిక నియామకాలు చేపట్టకూడదు
- ఎన్నికల్లో పోటీ చేసే మంత్రులు, అభ్యర్థులు తమ పరిధిలో నిధులు మంజూరు చేయకూడదు
- ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు ఫొటోలను అనుమతించకూడదు. రాజకీయ నేతల పోస్టర్లు, కంటౌట్లు, హోర్డింగ్‌లు తొలగించాలి
- కోడ్ సమయంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అతిథి గృహాలకు అనుమతి లేదు.

**ఎన్నికల కోడ్ ఎఫెక్ట్..!**

**కొత్త పథకాలు ప్రారంభించవద్దు.**

- ఎన్నికల సంఘం అనుమతి లేకుండా ఎన్నికల అధికారులను బదిలీ చేయరాదు
- ప్రభుత్వ యంత్రాంగాన్ని, అధికారులను, వాహనాలను వినియోగించరాదు
- ప్రభుత్వ స్థలాలు, కళాశాలలు, పాఠశాలలు ప్రచారానికి వినియోగంచుకోవాలంటే రిటర్నింగ్ అధికారి అనుమతి తీసుకోవాలి
- ఎన్నికల అధికారులు, సిబ్బంది బదిలీలపై పూర్తి నిషేధం. మంత్రులు, ఉరాజకీయ నేతలతో అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లు ఉండవు. లబ్ధిదారులకు ఇచ్చే పత్రాలపై ముఖ్యమంత్రి, మంత్రులు ఫొటోలు ఉండకూడదు
- దేవాలయాలు, మసీదులు, ప్రార్థనా స్థలాలలో ప్రకటనలు చేయవద్దు
- పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం నిషేధం. ఓటు వేయడానికి 48 గంటల ముందు ప్రచారం, బహిరంగ సభలపై నిషేధం
- ఉదయం 10 గంటల ఉంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ప్రచారం చేయాలి
- నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు
- పార్టీల ర్యాలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- నామినేషన్ ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంటుంది
- అభ్యర్థులు గరిష్టంగా రూ.95లోల ఖర్చు చేసేందుకు అనుమతి ఉంది
- నామినేసన్ కోసం ఓసి, ఓబిసి అభ్యర్థులు రూ.25వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.12,500 డిపాజిట్ చెల్లించాలి
- నామినేషన్ దాఖలులో భాగంగా గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు ప్రతిపాదకులుగా నామినేషన్ వేయబుడుతున్న నియోజకవర్గంలోని ఒక ఓటరు మాత్రమే కలిగి ఉండాలి
- రాష్ట్రంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీలు 40 మంది నేతలను, నమోదిత పార్టీలకు 20 మందిని స్టార్ క్యాంపెయినర్లుగా నియమించుకునే అవకాశం కల్పించింది
- మేనిఫెస్టోను తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలి
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు టీవీలు, మ్యాగజైన్‌లు, బిల్‌బోర్డ్‌లు, ఎఫ్ఎంలు, సినిమా హాళ్లు, సోషల్ మీడియా, వాయిస్ మేసేజ్‌లు, బల్క్ ఎస్ఎంఎస్ వంటి అన్ని రకాల ప్రకటనల కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలి.





పీపుల్స్ ప్లాజాలో శారీ రన్‌లో పాల్గొన్న నారా బ్రాహ్మణి

## పీపుల్స్ ప్లాజాలో 'శారీ రన్'

హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార నగరంలో 'శారీ రన్' నిర్వహించారు. ఆదివారం పీపుల్స్ ప్లాజా వద్ద ఈ కార్యక్రమాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొడలు నారా బ్రాహ్మణి జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 3వేల మంది మహిళలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ చీర సంప్రదాయంతో పాటు స్త్రీలకు గుర్తింపును తీసుకువస్తుందన్నారు. ఇది సాధికారతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. చీరలు మహిళలకు హుందాతనం, గౌరవాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

## పెన్షనర్ల నాలుగు డిఆర్‌లు ప్రకటించకపోవడం విచారకరం

**రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల అసోసియేషన్**

హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డిఆర్‌లు ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ విచారం వ్యక్తం చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 10వ తేదీన జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమావేశంలో పెండింగ్ డిఆర్‌లు ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోకపోవడం పెన్షనర్లలో నిరాశ, నిస్పృహలు వ్యక్తం అవుతున్నాయని అసోసియేషన్ అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరి జనరల్ సి.చంద్రశేఖర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల ఉదారంగా వ్యవహరించాలని కోరారు. నాలుగు డిఆర్ఎస్‌లు ప్రకటించాలని, ఇహెచ్ఎస్ ట్రస్టును వెంటనే ఏర్పాటు చేసి అమలుకు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## బోరబండ సైట్ 1లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మహామ్మద్ అజారుద్దీన్

రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్ఠ నియమాలతో ఉపవాస దీక్షలో ఉంటారని జూబ్లిహిల్స్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్ అన్నారు. బోరబండ సైట్ 1లో గ్రేటర్ మాజీ ఉపమేయర్ బాబాఫసియుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో హజారుద్దీన్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ నేతలు బండి రమేష్, జగదీశ్వర్‌గౌడ్



సమావేశంలో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త: కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం మియాపూర్ డివిజన్ ఆల్విన్‌కాలనీ చౌరస్తా నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు మనెపల్లి సాంభశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్‌గౌడ్, నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లేబర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్, నాయకులు ఇలియాస్, షరీఫ్, నాగేశ్వరరావు, కె.ప్రసాద్, కె.వెంకటేష్, సత్యనారాయణ, డివి ప్రసాద్, రాజేస్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చేరికలు



కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కార్యకర్తలు

కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త : ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్1కి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు 200మంది కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కొలన్ శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న సేవకు, పేద ప్రజలకు ఆయన చేస్తున్న సేవాగుణాన్ని చూసి, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తాము కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ కృష్ణారెడ్డి, లింగాల గంగాధర్, కొలన్ బాలరెడ్డి, కొలన్ వీరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళామణులకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలు

రవీంద్రభారతి, మార్చి 17 ప్రభాతవార్త : సీల్‌వెల్ కార్పొరేషన్, ఆర్ఆర్ ఫౌండేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళామణులకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు బండారు సుబ్బారావు, పబ్బతి రవికుమార్, యలమంచిలి జగదీష్‌లు ఆదివారం ఉదయం మీడియాకు తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 20 బుధవారం మధ్యాహ్నం 2నుండి రాత్రి 10గంటల వరకు శోభన్‌బాబు దివ్యస్మృతిలో సీల్‌వెల్ సుస్వరాలు శీర్షికన శోభన్‌బాబు చిత్రగీతాలతో ఎవరీ చక్కనివాడు పేరున నవరసగాయని ఆమని నేతృత్వంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విశిష్ట అతిథులు కోలేటి దామోదర్, డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, రామకృష్ణ తదితరులతో కలిసి పద్మశ్రీ డి.ఉమామహేశ్వరి, సి.విజయలక్ష్మిశర్మ, డా. వనజ ఉదయ్, డా. జయప్రద రామమూర్తి, సమ్మెట విజయ, పి.అపర్ణ, డా. కె.స్వరూప, డా. నిరుపమ సునేత్రిలకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలతోపాటు కె.వి.రావు, జి.ఎస్.కుమారస్వామి, డా. డి.సునీల్‌లకు శోభన్ స్ఫూర్తి సేవా పురస్కారాలు ప్రదానం చేస్తారని వారు మీడియాకు వివరించారు.

## ప్రభుత్వం అద్దెలు చెల్లించలేదని 110 పాఠశాలలు తాళాలు వేశాం

### అద్దెలు 4 కోట్లు చెల్లించేంత వరకు తాళాలు తీసేది లేదు

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్ళ నుంచి అద్దెలు చెల్లించనందున ప్రభుత్వ ప్రాథమిక, హైస్కూల్స్‌కు తాళాలు వేశామని, డబ్బులు చెల్లించేంత వరకు తాళాలు తీసేది లేదని రెంటెడ్ బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అతీఫ్, నాయకులు మహమ్మద్ వహీద్ ఉద్దిన్, జహింగీర్ ఆలీ, మెహమ్మద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం జంటనగరాలలోని 110 స్కూల్స్‌కు అద్దెలు నాలుగు కోట్ల రూపాయలు చెల్లించకుండా యాజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. తాము అప్పులు చేసి విద్యుత్ బిల్లులను చెల్లిస్తున్నామని అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అద్దెల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమ ంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర విద్యా శాఖాధికారలకు వినతి పత్రాన్ని సమర్పించామన్నారు.

## డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



స్థానికులతో మాట్లాడుతున్న భరత్ సింహారెడ్డి

భరత్ సింహారెడ్డి

పేట్‌బషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: స్థానిక ప్రజలకు ఇబ్బందిలేకుండా డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రి నగర్‌లో నూతనంగా శాంక్షన్ అయిన భూగర్భ డ్రైనేజీ పనులతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు భరత్‌సింహా రెడ్డికి తెలియజేయడంతో స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం ఇరిగేషన్, వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు టి.మహేందర్ సింగ్, సంజీవ్‌రెడ్డి, బ్రిజేష్, వి.శ్రీరాములు, మహేష్, ఎన్.వెంకట్, సురేష్, చంద్రశేఖర్, జి.శ్రీనివాస్, సాయిచరణ్, సతీష్, భూపాల్, మలరాం, రజనీకాంత్, మనోజ్, విజయ, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మండలం పరిధిలో ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కానున్న 7920 మంది విద్యార్థులు : ఎంఇఓ ఆర్.రాంరెడ్డి

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : మార్చి నెల 18 నుంచి ఏప్రిల్ నెల 2వ తేదీ వరకు జరగనున్న పదివ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని రాజేంద్రనగర్ మండలం విద్యాశాఖాధికారి ఆర్.రాంరెడ్డి తెలిపారు.రాజేంద్రనగర్ పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగన్ మండల విద్యా శాఖాధికారి ఆర్.రాంరెడ్డి మాట్లాడుతూ పదివ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని వసతులు కల్పించామని తెలిపారు.ప్రతీ రోజు ఉదయం 9.30 గంటలు నుంచి 12.30 గంటలు వరకు పదివ తరగతి పరీక్షలు జరుగుతాయని విద్యార్ధులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన కోరారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పరిధిలో ఆరు పరీక్షా కేంద్రాలలో 1520 మంది విద్యార్ధులు,రాజేంద్రనగర్‌లో 13 పరీక్షా కేంద్రాలలో 3600 మంది విద్యార్ధులు,గండిపేట మండలం పరిధిలో పది పరీక్షా కేంద్రాలలో 2800 మంది విద్యార్ధులు పదివ తరగతి పరీక్షలు రాయనున్నారని ఆయన వెల్లడించారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా నాచారం అంబేడ్కర్ విగ్రహాం వద్ద నిరసన



నాచారం, మార్చి 17 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ఆదివారం నాచారంలోని అంబేద్కర్ విగ్రహాం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు నాచారం అంబేద్కర్ విగ్రం వద్ద మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొరపాక అంజి మాదిగ, పల్లెర్ల నరేష్ మాదిగ, ఎల్లా సంతోష్ కుమార్ మాదిగ, పెద కంటే నరేష్ మాదిగ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ కేవలం కవితను రాజకీయ లబ్దికోసమే అరెస్టు చేశారని ఆరోపించారు. ఆమెను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ తగిన బుద్ది చెబుతుందని హెచ్చరించారు. అరెస్టులు, జైలు జీవితాలు తమకు కొత్తేమి కాదన్నారు.

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

### జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త : నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని శిల్ప వెన్యూ దగ్గర నిరుద ్యగ యువకులైన ప్రశాంత్ నాయుడు, మహేంద్ర ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన రీలిష్ అండ్ చెరిష్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ కో ఆర్డినేటర్ కొల్ల శంకర్, మాదాసు అశోక్, వేణు గోపాల్, పులగం సుబ్బు, రాష్ట్ర బిజెపి కిషాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గాదె శ్రీనివాస్, కౌశిక్, పెద్దిరెడ్డి, భరత్‌వర్మ, సాయి వర్మ, నాగేంద్ర, కుమార్ చైతన్య, మాధవ నాయుడు, జయంత్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పాటుతోనే సికింద్రాబాద్ అభివృద్ధి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, మార్చి 17 ప్రభాతవార్తః ప్రత్యేక జిల్లా ఏర్పాటుతోనే సికింద్రాబాద్ అభివృద్ధి సాధ్యమని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, 40 జీహెచ్ఎంసీ డివిజన్‌లతో కలిసి సికింద్రాబాద్ చేయాలని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రాలను సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో బాల్‌రాజ్ యాదవ్, శైలేందర్, కృష్ణ, సాగర్, అశోక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి గ్రంథ పురస్కారాలు

నాంపల్లి, మార్చి 17 ప్రభాతవార్త : తిలక్‌నగర్ హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు 2024వ సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథ పురస్కారాలకు సూచనలు, గ్రంథాలను ఆహ్వానిస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య ఆదివారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. ఇందుకుగాను 2022, 2023 సంవత్సరాల్లో తొలిసారి ముద్రణ పొందిన పుస్తకాల ను పంపాలని, పద్యం/గేయకవిత్వం; వచన కవిత్వం; కథ, నవల; సాహిత్య విమర్శ; ఇతరత్రాలు; యువ పురస్కారం అనే ఏడు విభాగాల్లో అందజేయనున్నట్లు వివరించారు. పోటీకి గ్రంథాలు పంపేవారు జన్మతః తెలంగాణ వారై ఉండాలని, ఇతర ప్రాంతాలవారు అర్హులు కారని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. కవిత్వం 60 పుటలకు, మిగతా ప్రక్రియల్లో పుస్తకాలు వందపుటలకు తక్కువ ఉండరాదు. రచయితలు తమ పుస్తకాలను మూడుప్రతుల చొప్పున నేరుగా పంప వచ్చు.

## చొల్లేటి రమేశ్‌ను అభినందించిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ




కంటోన్మెంట్,మార్చి 17ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి కాలనీ ప్రాంతానికి చెందిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ అసెంబ్లీ అధ్యక్షుడు చొల్లేటి రమేశ్‌ను తెలంగాణ వినియోగదారుల హక్కుల తెలంగాణ ర్ట్ అధ్యక్షులు శ్రీహరిబాబు అభినందించారు. ఈ నెల 15న న్యూ ఢిల్లీలో జరిగిన సదస్సులో అయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతరులకు సహాయం చేసినపుడే జీవితానికి సార్థకత



మజీద్‌ఈఫాతిమా వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్

యూసుఫ్‌గూడ, మార్చి 17, ప్రభాతవార్త : రంజాన్ మాసంలో ఉన్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేసినపుడే జీవితంలో సార్థకత లభిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్ అన్నారు.మజీద్‌ఈ ఫాతిమా వద్ద మజీదు అధ్యక్షులు మహ్మద్ కలీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బండి రమేష్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో షేక్ మొహ్మద్ మక్బూల్ షరీఫ్, మహ్మద్ షరీఫ్, నాగిరెడ్డి, మందిర్ తదితరులు పాల్గొన్నారు.

## కవిగా, రచయితగా సుప్రసిద్దులు చిలకమర్తి లక్ష్మీనరసింహాం



ప్రసంగిస్తున్న విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు, చిత్రంలో కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: కవిగా, రచయితగా, నాటకకర్తగా, పాత్రికేయుడిగా చిలకమర్తి లక్ష్మీనరసింహాం ఎంతో పేరును సంపాదించారని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త, సంఘసంస్కరణవాది, విద్యావేత్త చిలకమర్తి లక్ష్మీనరసింహం సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ సంఘ సంస్కరణవాదిగా, విద్యావేత్త లక్ష్మీనరసింహం అని అన్నారు. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యాభివృద్ధికి, తెలుగునాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన మహామహుల్లో చిలకమర్తి లక్ష్మీనరసింహం ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, హాస్యవధాని శంకరనారాయణ, పాత్రికేయులు, సాహితీవేత్త తంగిరాల చక్రవర్తి, ప్రముఖ సంఘసేవకులు పబ్బా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## నోటుకు ఓటు వేయకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు

### చేవేళ్ళ ఎంపి అభ్యర్థి ప్రముఖ సివిల్ ఇంజనీర్ సూర్యప్రకాష్‌రెడ్డి

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:నోటుకు ఓటు వేయకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు అనే నినాదంతో తాను చేవేళ్ళ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్నానని ప్రముఖ సివిల్ ఇంజనీర్ ఈసరి సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్య, ఆరోగ్యం, బీమా, సత్వర న్యాయం, అవినీతి నిర్మూలన, రాజకీయ సంస్కరణలు, అధునాతనంగా గ్రామాల అభివృద్ది అనే అంశాలపైన ప్రజలకు భరోసా ఇస్తూ ఎన్నికల బరిలోకి దిగుతున్నానని ఆయన చెప్పారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పుష్కలంగా వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఏలాంటి వనరులు లేని దేశాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. తాను వృత్తి రిత్యా సివిల్ ఇంజనీర్‌నని, ప్రపంచ వ్యాప్తంగా ఆనేక దేశాలు తిరిగానని, దేశంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించానని, భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటానికి చాలా లోతుగా పరిశీలించాలని, తనను గెలిపిస్తే దేశాన్ని, చేవేళ్ల నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ది చేసి తీర్చిదిద్దుతానని చెప్పారు.

## పల్లె చెరువులో వైభవంగా సామూహిక బోనాలు



బోనాల జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పల్లె చెరువులో ఆదివారం గంగపుత్ర సంఘం, మత్స్య శాఖ పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో వైభవంగా సామూహిక బోనాల జాతర ఉత్సవాలు జరిగాయి.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బోనాల జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గంట శంకర్, ఉపాధ్యక్షులు జి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు పాండు యాదవ్,శంకర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు : బిఎన్ శెట్టి



హోమంలో పాల్గొన్న మార్గదర్శక్ హైస్కూల్ కరస్పాండెంట్ కవిత రాణి,ప్రిన్సిపాల్ బి.ఎన్.శెట్టి తదితరులు

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చార్‌కమాన్‌లోని మార్గదర్శక్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బి.ఎన్.శెట్టి అన్నారు. మార్గదర్శక్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన హోమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరవుతున్న పాఠశాలకు చెందిన విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్ధులు బాగా చదువుకుని ఉన్నత రంగాలలో రాణించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కవిత రాణితో పాటు విద్యార్ధులు పాల్గొన్నారు.


## మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం



ఉమెన్ ఎంపవర్ మెంట్ అవార్డులు అందుకున్న మహిళలు

బేగంపేట మార్చి 17,ప్రభాతవార్త : సమాజంలో వివిధ రంగాల్లో విధులు నిర్వర్తిస్తూ తమ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపుతో ముందుకు నడుస్తూ ఎంతోమంది నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న తెలంగాణాకు చెందిన 50మంది మహిళలను సేవ్ ద గర్ల్ ఛైల్డ్ ,ముందడుగు ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం హరిత ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ఎంపవర్డ్ ఉమెన్ అవార్డ్స్ 2024పేరుతో సత్కరించారు.మాజీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ,రెడ్ క్రాస్ ఛైర్మన్ అజయ్ మిశ్రా,చంచల్‌గూడా జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్ ,ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీపట్నాయక్,ముందడుగు ఫౌండేషన్ ఫౌండర్ రాజేంద్ర,సలహాదారులు కళింగకృష్ణ,అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణి,ముందడుగు డైరక్టర్ జయరాం,మహిళలను అవార్డులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొమటి రమేష్ బాబు ,బత్తిన రాజేష్,వరికుప్పల గంగాధర్,కొక్కుల ప్రశాంత్,నూలి గుప్తా,హరి ప్రకాష్,హరి,లక్ష్మికళ,గీత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు లేని రంగం లేదన్నారు.అన్ని రంగాల్లో వారు తమ ప్రతిభను చూపుతున్నారని అన్నారు.గ్రామ స్థాయి నుంచి మహిళల ప్రతిభను గుర్తించి వారిని సత్కరించడం మంచి పరిణామమని అన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజలు

మెహిదీపట్నం, మార్చి 17, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ అల్ హాజ్రీ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, అందులో బాగంగా ఆపార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉస్మాన్‌బిన్ అల్ హాజ్రీ వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్వాన్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయకులు ఆదర్శ్ మౌర్య, ప్రవీణ్‌చారిలు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జె.దుర్గేష్, ఆర్.హనుమంత్, ఆర్.సురేందర్, ఆర్.సుదర్శన్, జె.రమేష్, బి.విక్కి, యుగేందర్‌లు ఉన్నారు.

## ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ట, శ్రీమహాలక్ష్మీ విగ్రహా యంత్ర ప్రతిష్టా మహోత్సవం

పేట్ బషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ మండల్, సుచి త్ర సర్కిల్, బజరంగ్ హిల్స్ శ్రీ భక్త కార్యసిద్ధి హనుమాన్ దేవస్థానంలో ఈ నెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ట, శ్రీ మహాలక్ష్మీ విగ్రహా యంత్ర ప్రతిష్టా మహోత్సవం జీయర్ స్వాములు, మఠాధిపతులు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు యజ్ఞాచార్య అధ్యక్షులు గోవర్ధన ప్రవీణ్ కుమారాచార్య స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## ఉపాధి కోల్పోతున్న ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఆటోయూనియన్ ప్రతినిధులు

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉచిత బస్సుప్రయాణం వల్ల చాలా మంది ఆటోడ్రైవర్లు ఉపాధి, ఆదాయం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిఆర్‌టియు ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ఈ విషయంలో ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని చర్చించి బడ్జెట్‌లో నిధులు కేటాయించే విషయాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ ప్రతినిధులు రూప్‌సింగ్ తదితరులున్నారు.

## వివాహిత ఆత్మహత్య


చార్మినార్,మార్చి 17 ప్రభాతవార్త : వివాహం జరిగిన నలభై ఐదు రోజులకు ఓ వివాహిత ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహ్మద్ హాసీనా కథనం ప్రకారం.. పాతబస్తీ అంజాద్‌దౌలాబాగ్ బస్తీకి చెందిన సబాబేగం వివాహం నలభై ఐదు రోజుల క్రితం ముస్తాక్‌తో జరిగింది.కాగా సబా బేగం నిన్న రాత్రి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సబా బేగం మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సబా బేగం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.సబా బేగం ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు.ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలని చూసి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకి ఆకర్షితులలై బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి, కొలన్ బాల్‌రెడ్డి, ఎన్ఎంసి 18వ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ రాజేందర్, ధనరాజ్, వెంకటరెడ్డి, జీత్తు, సందీప్, ఫీరోజ్‌లు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో ఆపరేషన్ హాండ్లూమ్ అండ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారికి కుత్బల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్స్‌లో మల్కాజగిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపంచే దిశలో ప్రతి ఒక్కరు తమ శాయశక్తుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాపర్టీ ట్యాక్స్ పాత బకాయిలు చెల్లించండి.. డిస్కౌంట్ పొందండి

### బేగంపేట డీసీ వి.సమ్మయ్య



బేగంపేట మార్చి 17,ప్రభాతవార్త : బేగంపేట సర్కిల్ పరిధి లోని ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించని వారు ప్రాపర్టీ ట్యాక్స్ వన్‌టైం సెటిల్మెంట్ స్కీం ఉపయోగించుకోవాలని బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య తెలియజేసారు.ప్రాపర్టీ ట్యాక్స్ వన్‌టైం సెటిల్ మెంట్ స్కీం ఉందని,ఈ స్కీం ఈ నెల 31వరకు ఉంటుందని ఎవరైతే పాత బకాయిలు చెల్లించని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలియజేసారు.ఇందులో 17 అప్లికేషన్లు వచ్చాయని ఆయన తెలియజేసారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## హిందుత్వం అంటే అన్ని వర్గాలను కలిపే వారధి

**కొండా విశ్వేశ్వరరెడ్డి**


కాలనీవాసులతో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వరరెడ్డి

గచ్చిబౌలి, మార్చి 17 ప్రభాతవార్త: హిందుత్వం అనేది ఒక మతం కాదని, దేశంలోని అన్ని వర్గాలను కలిపే ఒక వారధి అని బిజెపి చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం గచ్చిబౌలిలోని విస్పర్ వ్యాలీలో కాలనీ వాసులతో కొండా విశ్వేశ్వరరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ హిందుత్వం మీద ఎంతోమంది ఎన్నో చెప్తుంటారని, కానీ ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి వంటి సంస్థలు హిందు ధర్మ సంరక్షణ కోసం పాటుపడుతున్నాయన్నారు. రామమందిర నిర్మాణం కోట్లాది మంది భారతీయుల కల అని, ఆ కలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సాకారం చేశారన్నారు. రామమందిర నిర్మాణం కోసం కోట్లాది మంది ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేశారని, కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా ఈ మహత్తర ఘట్టంలో పాలుపంచుకున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారత్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి కేంద్రంలో మరోసారి బిజెపి అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## తొలగించిన 26 కులాలను బిసి జాబితాలో చేర్చాలి


సమావేశంలో పాల్గొన్న నాగవంశం ప్రతినిధులు

మెహిదీపట్నం, మార్చి 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014వ సంవత్సరంలో బి.సి జాబితాలో ఉన్నటువంటి 26 ఉప కులాలను తొలగించి వారికి అన్ని విధాలుగా అన్యాయం చేసిందని నాగవంశం ఉపకుల సంఘం నగర అధ్యక్షులు బుగత సాంబశివ ఆగ్రహం వ్యక్తం చేశారు. 26 ఉప కులాలను వెంటనే బి.సి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం, హీరానగర్, కనకదుర్గానగర్, మందులగూడ ప్రాంతాలకు చెందిన వారితో గుడిమల్కాపూర్ రాంసింగ్‌పురలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బుగత సాంబశివ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నాగవంశం కులానికి చెందిన ప్రజలు గత 35 సంవత్సరాలుగా భవన నిర్మాణరంగ కార్మికులుగా పనిచేయడంతో పాటు ప్రైవేటు రంగాలలో చిరు ఉద్యోగులుగా, దినసరి కూలీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాగవంశం సంక్షేమ నగర ఉపాధ్యక్షులు గరికి లక్ష్మణ్, సెక్రటరీ తల్లాడ శ్రీనివాసరావు, సంఘం ప్రతినిధులు బాలకృష్ణ, తేజరావు, శ్రీనివాస్‌రావు నాగవంశం కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 19న యూఎస్ఏ కెనడా అడ్మిషన్ డే

హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: యుఎస్ఏ,కెనడా దేశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థి విద్యార్థినుల కోసం యూని ఎక్స్‌పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యూకేషన్ సంస్థ ఆద్వర్యంలో ఈ నెల 19న సోమాజిగూడలోని సంస్థ కార్యాలయంలో యుఎస్ఏ అడ్మిషన్ డేను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యుఎస్ఏ,కెనడా దేశాల్లో చదువుకోవాలనుకునే విధ్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అన్నారు. ఈ ఎడ్యూకేషన్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రిక్రూట్‌మెంట్స్, అడ్మిషన్ రిక్రూట్మెంట్స్, స్కాలర్స్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ ప్రవేశానికి హామి తధితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృద్ధి చేసుకోవాలని కోరారు.

## నిరుపేద కమ్మకులస్థులకు కార్పొరేషన్ ద్వారా మరింత చేయూత

**కుత్బుల్లాపూర్ కమ్మసంఘ అధ్యక్షులు బొడ్డు రవిశంకర్**


కుత్బుల్లాపూర్ కమ్మ సంఘ అధ్యక్షులు బొడ్డు రవిశంకర్ ఆధ్వర్యంలో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

కుత్బుల్లాపూర్, మార్చి 17 ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలుగా ఉన్న కమ్మకులస్థుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న చేయూత అభినందనీయమని కుత్బుల్లాపూర్ కమ్మసంఘ అధ్యక్షులు బొడ్డు రవిశంకర్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ కమ్మసంఘంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అనేక దశాబ్దాలుగా కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్పొరేషన్ కోసం చేస్తున్న యత్నాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజంచేశారని కొనియాడారు. కమ్మసేవా కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేద, సామాన్య , మధ్యతరగతి కమ్మకులస్థులకు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. సమావేశంలో సంఘ క్రియాశీలక అధ్యక్షులు సుంకవల్లి వీరబాబు, ప్రధానకార్యదర్శి బొబ్బా రంగారావు, కోశాధికారి పరుచూరి శివరామ్, కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బ ప్రసాద్, మద్దూరి సాయితులసి, ప్రతినిధులు బోగిరెడ్డి శ్రీనివాస్, గోగినేని శ్రీనివాస్, పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి కృతజ్ఞత సమావేశం నిర్వహించారు.

## గచ్చిబౌలిలో ఉత్సాహంగా ఆటిజం ఆరా


ఆటిజం అరాలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

గచ్చిబౌలి, మార్చి 17 ప్రభాతవార్త : ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌తో బాధపడుతున్న వారి కోసం గచ్చిబౌలిలో నిర్వహించిన ఆటిజం ఆరా ఉత్సాహంగా సాగింది. శనివారం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతిసరోవర్‌లో స్వచ్ఛంద సంస్థ మర్హామ్ రెసోనేటింగ్ రెసిలెన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నబత్ లఖానీ మాట్లాడుతూ సామాజికంగా అందరినీ కలుపుకుపోవడం కోసం విజ్ఞానం, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆటిజం అరాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. . కార్యక్రమానికి నటి మంచులక్ష్మి, సంగీత దర్శకుడు ఆర్‌పి.పట్నాయక్, కామిని సరాఫ్, మంజు కళానిధి, అర్చనా సురేష్, తరుణ్ హాజరయ్యారు.


బోయిన్‌పల్లిలో వాల్ పెయింటింగ్ విజేతలకు ప్రశంసపత్రాలు అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి

## మహిళలు అన్నిరంగాల్లో ప్రతిభ కనబర్చాలి : జక్కుల మహేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్, మార్చి 16 ప్రభాతవార్త: మహిళలు విద్యా,ఉద్యోగ,రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎదగడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. నేషన్ రాక్ బాండ్ (ఎన్.ఆర్.బి.) సంస్థ ఆధ్వర్యంలో మీ ఆదివారంలో భాగంగా బోయిన్‌పల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ వద్ద నిర్వహించిన వాల్ పెయింటింగ్ పోటీల్లో పలు విద్యా సంసస్థల్లో చదువుతున్న బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రేయ గుప్త, వర్షిత, జోస్నా, తన్మయి, తరినలు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి : జగదీశ్వర్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలను ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, మరియమ్మ నగర్ వాస్తవ్యులు ఎస్. నర్సింహా చారి అత్యవసరమ వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల యాభైవేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను డివిజన్ అధ్యక్షులు మరేళ్ళ శ్రీనివాస్, బాష్పక యాదగిరి ఇతర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి జగదీశ్వర్‌గౌడ్ అందజేశారు.

## 20న జరిగే సదస్సును విజయవంతం చేయండి


అడ్డగుట్టలో సమావేశమైన నేతలు

అడ్డగుట్ట, మార్చి 17 ప్రభాతవార్తః సికింద్రాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పొట్ట నరేంద్రమాదిగ తెలిపారు. ఈనెల 20 ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే సికింద్రాబాద్ పార్లమెంట్ 42 డివిజన్‌ల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని అడ్డగుట్టలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో జరిగే సమావేశంలో మందకృష్ణ మాదిగా ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యాక్రమంలో కొమ్ము శేఖర్, దప్పు మల్లికార్జున్, రాజు, కుమార్, రవి, మహేష్, జాన్, సాయి, మహేందర్, ఐలయ్య, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిగా మెజారిటీతో గెలిపించుకోవాలి



కంటోన్మెంట్, మార్చి 17 ప్రభాతవార్తః మేడ్చెల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంతో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ కార్యాక్రమంలో మేడ్చెల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సుధీర్‌రెడ్డి, కృష్ణారావు, వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, దయానంద్, నవీన్‌రావు పాల్గొన్నారు.

## ఈనెల 30,31న నగరంలో ఏఐ, మిషన్ లెర్నింగ్ మీద సదస్సు

**భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రంగా నగరం: కిరణ్ చంద్ర**


ఏఐ సదస్సు బ్రోచర్‌ను విడుదల చేస్తున్న స్వేచ్ఛ నిర్వాహకులు

గచ్చిబౌలి, మార్చి 17 ప్రభాతవార్త: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ మీద దేశంలోనే అతిపెద్ద సదస్సును ఈనెల మార్చి 30,31వ తేదీల్లో నగరంలో నిర్వహిస్తున్నట్లు స్వేచ్ఛ వ్యవస్థాపకుడు వై.కిరణ్ చంద్ర తెలిపారు. ఈ సదస్సుతో ఏఐ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా మారేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఆదివారం గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్వేచ్ఛ తెలంగాణ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన కిరణ్ చంద్ర మాట్లాడుతూ నగరంలోని జెఎన్‌టియు వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సుకు దేశం నలుమూలల నుంచి వస్తున్న దాదాపు 2వేల మంది ఐటీ నిపుణులు, పరిశోధకులు, స్టార్టప్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. వివిధ దేశాల నుంచి విచ్చేస్తున్న 70మంది ఈ సదస్సు కేంద్రంగా ప్రసంగిస్తారని అన్నారు. స్వేచ్ఛ సంస్థ భాగస్వామ్యంతో ఏఐ4సొసైటీ నినాదంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని, సమాజ శ్రేయస్సు కోసం ఏఐని తీర్చిదిద్దే విషయమై గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, క్వాల్కామ్, ఆర్కా మీడియా తదితర సంస్థల ప్రతినిధులు చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సు సందర్భంగా సూపర్ కంప్యూటర్ ప్రాజెక్టును సైతం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోని 10వేల కంప్యూటర్లను సూపర్ కంప్యూటర్ అనుసందానం చేస్తుందన్నారు. సదస్సులో విఎస్.రామచంద్రన్, ప్రొఫెసర్ గౌరవ్ రైనా, డాక్టర్ అశీష్ టెండుల్కర్, ఓజోనోటెల్ చైతన్య, నాగ్ మల్లాది, కిరణ్‌చంద్ర, సునీల్ అబ్రహం, శోభ యార్లగడ్డ తదితరులు హాజరవుతారని అన్నారు.

## జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షల వెల్లువ


రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ చైర్మన్‌గా నియమితులైన జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, మార్చి 17 ప్రభాతవార్త : నార్సింగి, మార్చి 17 ప్రభాతవార్త : రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ చైర్మన్‌గా నియమితులైన రాజేంద్రనగర్ సీనియర్ నాయకులు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆయన ఇంటికి వచ్చి శాలువాలు, పుష్పగుచ్చాలు, పూల దండలు వేసి ప్రత్యేకంగా సన్మానిస్తున్నారు. ఆదివారం ఉదయం జ్ఞానేశ్వర్ నివాసం వద్ద రాజేంద్రనగర్, గండిపేట, శంషాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో తరలి రావడంతో సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతను ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, పదవి వచ్చేందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పార్టీ పటిష్టతకు దశాబ్దాలుగా సేవలు అందించడం వల్లనే ప్రత్యేక గుర్తింపును ఇస్తూ, రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ చైర్మన్ పదవిని ఇచ్చి గౌరవించారన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అంకిత భావంతో పని చేస్తానని, తనకు అప్పగించిన ఈ పదవికి వన్నె తీసుకు వచ్చేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. నాపై సీఎం రేవంత్‌రెడ్డి ఉంచిన నమ్మకాన్ని మరింత పెంచుకునేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాజకీయాలలో శాశ్వత శత్రువులు, మిత్రులు ఎవరూ ఉండరని, కాంగ్రెస్‌లోకి ఎవరు వచ్చినా వారందరిని కలుపుకొని పోవడం జరుగుతుందన్నారు. ప్రజల ఇబ్బందులను వెనువెంటనే దూరం చేయడంపైనే నాయకులు, ప్రజా ప్రతినిధులంతా దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాల దిగుబడిని పెంచేందుకు, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న అన్నదాతలకు అధిక లాభాలు వచ్చేలా సంబంధిత శాఖల అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటానని నూతన చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వివరించారు.జ్ఞానేశ్వర్‌ను సన్మానించిన వారిలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మాల్యాద్రినాయుడు, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ యాదవ్, నార్సింగి మున్సిపల్ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్, యువ నాయకులు బి.అభిలాష్, డి.శివ, బి.నరేంద్ర, ఎం.సుధాకర్, మహేందర్, బి.రాము, ఆర్.రాజు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడి మృతి


ముప్పిడి గణేష్ (ఫైల్‌ఫోటో)

కుత్బుల్లాపూర్, మార్చి 17 ప్రభాతవార్త: ఇంట్లో నుండి అర్థరాత్రి బైక్‌పై వెళ్లిన అన్నతమ్ముళ్లు హెచ్ఎంటి ఖాళీస్థలంలో నుండి వెళుతుండగా బైక్ అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టిన సంఘటనలో ఒ యువకుడు మరణించిన సంఘటన జీడిమెట్ల పరిధిలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భగత్‌సింగ్ నగర్‌కు చెందిన ముప్పిడి నర్సింహ్మా కుమారుడు ముప్పిడి గణేష్ ఆదివారం తెల్లవారుజాముల వంటిగంట ప్రాంతంలో తన స్నేహితుడు సాయి తేజతో కలిసి భగత్‌సింగ్‌నగర్ పక్కనేగల హెచ్ఎంటి ఖాళీస్థలంలోని బైక్‌పై వెళ్లారు. హెచ్ఎంటి ఖాళీస్థలంలోని ధర్గావద్ద బైక్‌పై ముప్పిడి గణేష్ బైక్ నడుపుతుండగా సాయితేజ వెనకకూర్చున్నాడు . ఒక్కసారిగా బైక్ అదుపుతప్పి రోడ్డుపక్కన గల చెట్టుకు బలంగా ఢాకొట్టడంతో గణేష్ తీవ్రగాయాలకు గురై అక్కడికి అక్కడే మృతిచెందాడు. వెనక కూర్చున్న సాయితేజ వెంటనే గణేష్ తండ్రి ముప్పిడి నర్సింహ్మాకు ఫోన్‌లో సమాచారం అందించడంతో వెంటనే అక్కడికిచేరుకుని చింతల్‌లోని ఆర్ఎంసి ఆసుపత్రికి తరలించగా గణేష్ అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

## 120 పరీక్షా కేంద్రాలు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

మధ్యాహ్నం 2.30 గంటలు వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగా చేరుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.బహదూర్‌పుర,చార్మినార్,బండ్లగూడ మండలాల పరిధులలో విద్యార్థులు కోసం 120 పరీక్షా కేంద్రాలను నెలకొల్పామని వారు తెలియజేశారు. చార్మినార్ మండలం పరిధిలో ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదివ తరగతి పరీక్షలకు దాదాపు 4435 మంది విద్యార్థులు హాజరవుతున్నారని,23 పరీక్షా కేంద్రాలలో 16 ప్రభుత్వ,42 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 4435 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు.బహదూర్‌పుర మండలం పరిధిలో 55 పరీక్షా కేంద్రాలలో 26 ప్రభుత్వ,3 మైనార్టీ రెసిడెన్సియల్,8 ఎయిడెడ్,140 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 9000 వేల పై చిలుక విద్యార్థులు పదివ తరగతి పరీక్షలు రాస్తున్నారని మండలం విద్యాశాఖాధికారి మహ్మద్ ఖాజా ముక్రం వెల్లడించారు. బండ్లగూడ మండలం పరిధిలో 42 పరీక్షా కేంద్రాలలో 14 ప్రభుత్వ,4 రెసిడెన్సియల్,90 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 8 వేలు మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.పాతబస్తీలోని అన్ని ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ విధించారు.

## బండరాయితో కొట్టి దారుణహత్య


సంఘటనా స్థలంలో చిక్కడపల్లి సిఐ సీతయ్య

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లిలో ఫుట్‌పాత్‌పై ఉన్న ఓ గుర్తు తెలియని వృద్ధుడిని బండరాయితో కొట్టి దారుణహత్య చేసిన సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. స్థానిక ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బాగ్‌లింగంపల్లి మీనాక్షి హోటల్ ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై ఒక గుర్తు తెలియని వ్యక్తి రక్తం మడుగులో పడి ఉన్నాడని సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలలించగా ఆ వ్యక్తి అప్పటికే మృతి చెంది ఉన్నట్లు వివరించారు. గుర్తు తెలియని దుండగులు ఆ వృద్ధుడిని గ్రానైట్ రాయితో తలపై కొట్టి చంపినట్లు గుర్తించామని వివరించారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ప్రాథమికంగా లభించిన ఆధారాల ప్రకారం అతడి పేరు శాస్త్రీ గోపాల్, 72 సంవత్సరాలు ఉండవచ్చని భావిస్తున్నామని, కుటుంబ సభ్యులు, ఇతర వివరాలు తెలియాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు వివరించారు. ఎవరి కైనా మృతుడిని గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచే ఉంటారు

శేరిలింగంపల్లి,మార్చి 17ప్రభాతవార్త: పేద,బడుగు,బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజల మనస్సుల్లో ఎప్పటికీ స్థిరస్థాయిగా నిలిచిఉంటారని తెలంగాణ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు సామ భూపాల్‌రెడ్డి అన్నారు. చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం సమీపంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ అవిర్భావ వారోత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం టీడీపీ ఇంచార్జి కట్ట వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్‌క్యాంప్ నిర్వహించారు.


చందానగర్‌లో మెగా మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న టీ.టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్‌రెడ్డి, నాయకులు,కార్యకర్తలు

కశ్మీర్‌లో ఏర్పడ్డ దుర్భర మౌనవేదనలో నుంచి

## మౌమితా ఆలం కవిత్వం పుట్టుకొచ్చింది

**ప్రొఫెసర్ హరగోపాల్**


'రాయగూడని పద్యం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్, సంధ్య

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాత వార్త: ఆర్టికల్ 370 రద్దయ్యాక కశ్మీర్‌లో ఏర్పడ్డ దుర్భర మౌనవేదనలో నుంచి మౌమితా ఆలం కవిత్వం పుట్టుకొచ్చిందని పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మాతృక ప్రచురణలు, పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మౌమిత ఆలం ఆంగ్ల అనువాద గ్రంథం తెలుగులో రచించిన 'రాయగూడని పద్యం' పుస్తకా విష్కరణ సభ పివోడబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్య అధ్యక్షతన జరిగింది.పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ కశ్మీర్‌లో ఆమెకున్న ఒకే ఒక మిత్రుడిని కనీసం ఉత్తరం కూడా రాయలేని స్థితి ఏర్పడడంతో ఆ నిస్సహాయత, ఆక్రందనలో నుంచి ఆమె కవిత్వం ప్రభవించిందని, అందుకనే ఆమె కవిత్వానికి అంత పదును ఉందని అన్నారు. ప్రతిఘటనలోనే కవి త్వం ప్రభవించాలని మౌమితా ఆలం అన్నారు. ఆమె కవిత్వం పితృస్వామిక వ్యవస్థపై, ఫాసిస్ట్ వ్యవస్థపై, మేధా వుల మౌనంపై, జాతీయ, అంతర్జాతీయ నిర్బంధాలపై సాగిందన్నారు. ఆమె రచనల్లో చిన్న చిన్న పదాలతో గొప్ప అర్థాన్ని చెబుతుందని, మంటోలాగ సమాజంలోని హింసను ఎత్తిపడుతూ షాక్‌కు గురిచేస్తుందన్నారు. స్త్రీగా, ముస్లీం స్త్రీగా, ఉత్తర బెంగాల్ ప్రాంత ముస్లీంగా, ఒంటరి తల్లిగా, ప్రాంతాలు, భాషలు, దేశాలు, జాతులు, మతాలుదాటి విశ్వబాధితుల పక్షా న పలుకరిస్తుందన్నారు. ఏ మూలన అలజడిరేగినా, నిర్భయంగా, అత్యంత వేగంగా అక్షరబద్ధం చేసే మౌమిత ఆలం ఖచ్చితంగా నవతరానికి, యువతరానికి ప్రతినిధిగా నిలుస్తారన్నారు. 2019 నుంచి కవిత్వం ప్రారంభించి అతి తొందర్లోనే దేశంలో నూ, పశ్చిమ ఆసియాట కూడా ప్రభంజనమై దూసుకొస్తున్న మౌమిత ఆలయం, కలంబట్టడానికి ఓ కథ ఉందన్నారు.


**IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURTS :: AT SECUNDERABAD**
**OS NO. 663 / 2021**

**Between:**
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor,Administrative Office, atny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager
**...Plaintiff**
**And**
M/s Kalpana Paper Plate Mfe.Unit and another
**...Defendants**
**To**
M/s Kalpana Paper Plate Mfe.Unit Rep. by its Prop. M.Kalpana,12-1-1454/1, Shanthi Nagar, North Lalaguda, Secunderabad-17
Smt. M. Kalpana W/o M Vinod Kumar, R/o H.No. 12-1-1454/1 Shanti Nagar, North Lalaguda Secunderabad -500 017
Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 8,91,223- 00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **03-06-2024** at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.
**By order of the Court.**
Sd/-
**D.K. Lakshmi Kumari,**
Advocate
Flat no.304,Manikanta Paradise Apart.Dwarakanagar, Phase-II Uppal, Hyderabad,Pin Code-500039 Cell No. 99488 68080

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-Cum-IV ADDL.METROPOLITAN MGISTRATE, MEDHCAL-MALKAJGIRI DISTRICT, AT::L.B NAGAR**
**OS. No. 45 OF 2024**

**Between:**
1. AvvaruPrasuna w/o Late shri A. Nanda Kishore Aged about 51 Years, Occ: House wife,
2. Avvaru Siddhartha Bhardwaj S/O Late shri A. Nanda Kishore, Aged about 30 years, Occ: Private Employee,
3. Avvaru Aditya Bhardwaj S/O Late shri A. Nanda Kishore, Aged about 28 Years, Occ :Private Employee,
All are R/O 3-13-12, Madhura Nagar, RamanthaPur, Amberpet, Hyderbad, Telanagana State-500013. **....Plaintiffs**

**AND**
**1. All Concerned**
2. The Thahasildhar UPPAL Mandal, Hyderabad, District, TS. **....Defendants**
**To,** All concerned
The Defendant No.1 is hereby put to notice that above referred Plaintiffs have filed above suit for declaring them as legal heirs of **LATE SHRI AVVARU NANDA-KISHORE, S/O. A.RANGA CHARY.** The above Hon'ble Court ordered for taking out publication against the Defendant No.1 and posted said suit on 27.03.2024for their appearance. If any persons having any claim or objections etc, in the above regard may appear on said date before above Hon'ble court at 10.30 a.m. either in person or through counsel and submit their version. If there are no such claims received on said date, this Hon'ble court will proceed and dispose of suit hearing the other parties to suit.
Sd/-., **S.SRINIVAS**
Advocate
Office at 13-13-130/1/2, P & T Colony, Dilsukhnagar, Ranga Reddy District-500060. Mob No.9494249947

**IN THE COURT OF THE HON'BLE III ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURTS : AT HYDERABAD**
**O.S. No. 90 OF 2024**

**Between:**
1. Sri. A. VijayaSubbaRao, S/o. Late A. Rama Narayana, Aged : 37 Years, Occ. : Scientist, R/o. 1 Franklin Town Blvd, Apartment 504, Philadelpha, PA 19103. Presently Residing at Flat No. 106, Sarada Apartment-II, Road No.1, Banjara Hills, Hyderabad.
2. Ms. A. Anusri, D/o. Late A. Rama Narayana, Aged : 32 Years, Occ. : Service, R/o. Flat No. 106, Sarada Apartment-II, Road No.1, Banjara Hills, Hyderabad.

**... PLAINTIFFS**
**AND**
1. The Tahsildar, Khairtabad Mandal, Khairtabad, Hyderabad.
2. All Concerned. **...DEFENDANTS**

**To**
**All Concerned**
General Public is hereby informed that the above named Plaintiffs are filed the above Suit to declare the Plaintiff herein is the Class-I legal heir oftheir-deceased motherSmt. ADUSUMILLI SARADA, who died on 02-12-2015. The Suit is posted for objections if any, to **02-04-2024** in obedience to the directions, the present court notice is being published to enable the objections if any, to file the objections if any by the said date either in person or through a counsel.
**// BY ORDER OF THE COURT//**
**Sd/- SIDDANI SRI VENKATESH,**
Advocate,
Office at Flat No. 106, Sarada Apartment-II, Road No.1, Banjara Hills, Hyderabad. Cell: 98480 29919

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI DIST: AT KUKATPALLY**
**O.S. No 1861 OF 2022**

**Between:-**
State Bank of India,
Hydernagar Branch,
**... PLAINTIFF**
**AND**
Mr. PHOOL CHAND
**... DEFENDANT**
**To**
Mr. PHOOL CHAND
R/o. H.No. 3-2-37, Baghameeri Village, Kukatpally, Hyderaghad, Ranga Reddy District - 500 072.
Please take notice that the above mentioned Plaintiff filed above Suit for Recovery of Money of Rs. 1,82,752/- against Defendant, and the matter is posted for your appearance on 04-04-2024. Therefore, make it convenient to appear before the above said Flonble Court on 04-04-2024 at 10-30 a.m. either in person or through counsel or else the matter will be heard as per law in your absence
**// BY ORDER OF THE COURT//**
Sd/-
**SAKA MOHAN RAO,**
Advocate
No 4-4-3/6, Abhudaya Nagar Colony, Bandlaguda Jagir, Hyderabad. Cell : 9440543623

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL. METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DIST: AT: KUKATPALLY**
**O.S. No. 1850 OF 2022**

**Between:-**
State Bank of India,
Hydernagar Branch,
**... PLAINTIFF**
**AND**
Mr. ANIL KUMAR KAIRAMKONDA
**... DEFENDANT**
**To**
Mr. ANIL KUMAR KAIRAMKONDA
R/o. Fiat No. 99/100, MIG P.V.R. Residency, G-3, Vasanthnagar, Dharma Reddy Colony, Phase-2, Hyderabad, Hyderabad, Ranga Reddy Dist - 85.
Please take notice that the above mentioned Plaintiff filed above Suit for Recovery of Money of Rs. 2,82,016/- against Defendant, and the matter is posted for your appearance on **04-04-2024.** Therefore, make it convenient to appear before the above said Flonble Court on **04-04-2024** at 10-30 a.m. either in person or through counsel or else the matter will be heard as per law in your absence
**// BY ORDER OF THE COURT//**
Sd/-
**SAKA MOHAN RAO,**
Advocate
No 4-4-3/6, Abhudaya Nagar Colony, Bandlaguda Jagir, Hyderabad. Cell : 9440543623

## మోడీ హయాంలోనే దేశాభివృద్ధి : ఈటల



సమావేశంలో ప్రసంగిస్తున్న బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల తదితరులు

**ఉప్పల్, మార్చి 17 ప్రభాతవార్త :** ప్రధాని మోడీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని మల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలో గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ సమావేశంలో బిజెపి సీనియర్ నేత శామీర్ పేట ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో డిజిటలైజేషన్ అభివృద్ధికి పది సంవత్సరాలు పడితే మోడీద్వారా దేశంలో మూడేళ్లలోనే ప్రగతి సాధించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి జిఎస్టీ అమలుపర్చిన మోడీ దేశాన్ని మూడో స్థానంలోకి తీసుకెళ్లాడని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో బిజెపిజెండా ఎగురవేయడం ఖాయమన్నారు.రాజకీయాల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని రాణించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ నేత జెట్ట సుధాకర్ ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు తిండేరు హన్మంతరావు, వై.సత్యనారాయణ, ఎనుముల మహేష్‌కుమార్, మార్నెని పణీందర్, చంద్రమౌళి, పర్వేష్‌సింగ్, గోరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణగౌడ్, రెవల్లి రాజు, కొల్లు బాలరాజు, జాజుల నగేష్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, వర్కల రాజేందర్‌గౌడ్, బోరంపేట మురళీ, నాని నాగరాజు, శ్రీధర్‌గుప్త, శ్రీరామ్, జ్యోతి, పద్మ,మేనక తదితరులు పాల్గొన్నారు.

## చల్లా నర్సింహారెడ్డికి అభినందనలు వెల్లువ



చల్లాను అభినందిస్తున్న పల్లె పాండుగౌడ్ తదితరులు

**సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిని ఆయన స్వగ్రామం జిల్లెలగూడకు చెందిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చల్లా కవిత బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ ఎరుకల వెంకటేష్ గౌడ్, నాయకులు మురళిగౌడ్, విజయ్, పరశురాం, గాజుల ఆనంద్‌లతో పాటు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర చంద్రమోహన్, గల్లా శ్రీకాంత్, రాజ్‌కుమార్, విష్ణు, జయంత్ తదితరులు బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**పల్లె పాండుగౌడ్ అధ్వర్యంలో...** కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన చల్లా నర్సింహారెడ్డిని మీర్‌పేట్‌కు చెందిన మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, మాజీ వార్డు సభ్యుడు కీసర యాదిరెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు జె.రవినాయక్ తదితరులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

## మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి : న్యాయవాది రాపోలు భాస్కర్



సమావేశంలో ప్రసంగిస్తున్న హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్

**మలక్‌పేట, మార్చి 17 ప్రభాతవార్త :** మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందకు వెళ్లాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ పేర్కొన్నారు. మలక్‌పేట ఆర్యవైశ్యభవన్‌లో ఫిన్ స్వచ్ఛంద సంస్థ టిహెచ్‌హెచ్ఐఎ కేంద్ర సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫిన్ స్కూల్ డైరెక్టర్ జానకి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రాజెక్టు ప్రిసా ఫౌండర్ జొన్నలగడ్డ యశస్వి, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, టిహెచ్‌హెచ్ఐఎ కేంద్ర సంఘం ఉపాధ్యక్షురాలు డేవిడ్ సోఫియా ప్రణతి ప్రత్యేక ఆహ్వానితులుగా మిషా, మంజు తదితరులు హాజరయ్యారు. బధిర మహిళలకు అన్ని రకాల న్యాయ సహాయం అందించడానికి ముందు ఉంటామని తెలిపారు. బధిర మహిళల యొక్క హక్కులు, ఆత్మ గౌరవం, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో అభివృద్ధి గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అదేవిధంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వినికిడి లోపంగల ముస్లిం నిరుపేద బధిర కుటుంబాలకు నిత్యావసన వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడలో కొండా సంగీతారెడ్డి మార్నింగ్ వాక్ ప్రచారం



మార్నింగ్ వాకర్స్‌ను పలుకరిస్తున్న సంగీతారెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త:** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి, అపోలో హాస్పిటల్స్ గ్రూపు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి ఆదివారం మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ సంద చెరువు వద్ద మార్నింగ్ వాక్ ప్రచారం నిర్వహించారు. తన భర్తకు మద్దతుగా వచ్చిన ఆమె ఉదయం చెరువు వాకింగ్ ట్రాక్‌లో పాదయాత్రలు చేసి వాకర్స్‌ను కలిసి ప్రధాని మోడీ, చేవెళ్ళ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డిని బలపరచాలని కోరారు. వివాదరహితుడు, రాజకీయంగా మచ్చలేని కెవిఆర్‌ను గెలిపిస్తే ప్రజలకు మెరుగైన ప్రజా సంక్షేమం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ పెండ్యాల నర్సింహారెడ్డి, ఫ్లోర్ లీడర్ కీసరి గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతిచారి, కీసర హరినాథ్‌రెడ్డి, నాయకులు సూల ప్రభాకర్, ఆర్.యాదగిరి యాదవ్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, గాజుల మధు, కీసర కృష్ణారెడ్డి, చీలంపల్లి రాజశేఖర్, గోపినాథ్, బచ్చనమోని నర్సింహ యాదవ్, మ్యాకం సుధాకర్ నేత, గడ్డం జగన్, జెడి కుమార్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న గ్రూప్ 1, 2 పోస్టులను వెంటనే భర్తీ చేయాలి : ఆర్.కృష్ణయ్య



ఆర్.కృష్ణయ్యను సన్మానిస్తున్న అచ్చిరెడ్డి, మురళీ తదితరులు

**మలక్‌పేట, మార్చి 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న గ్రూప్ 1, 2 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ర్యాసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని ఆర్ఎఆర్ ట్యుటోరియల్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగావిచ్చేయగా కరస్పాండెంట్ అచ్చిరెడ్డి, ప్రిన్సిపల్ మురళీలు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద వచ్చే పోస్టులను లెక్కించి మొత్తం పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి పరిశీలించి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. అనర్హులకు ప్రమోషన్లు ఇచ్చి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్రంలో సుమారు 24,700 పోస్టులు భర్తీ చేయాలని పిఆర్‌సి రిపోర్టు ఇవ్వడం జరిగిందని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలలో ఖాళీగాఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, యూనివర్సిటీ విద్యా ప్రమాణాలను పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం యువత శక్తిని మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జెఎసి నాయకులు నీలం వెంకటేష్‌గౌడ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే సంక్షేమం



సిఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 17 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తుందని రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివారం సిఎం ఎనమల రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికలలో కూడా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. తెలంగాణ వాదం పేరుతో అధికారం చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులపాలు చేసి దివాలా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యతను కూడా తీసుకున్నన్నారు.

## గ్లకోమా వ్యాధిపై అవగాహన ర్యాలీలు




గ్లకోమాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అశోక్ తదితరులు

**కుషాయిగూడ, మార్చి 16 ప్రభాతవార్త.** కంటి చూపులు కబళించే గ్లోకోమా కారకాన్ని నియంత్రించడానికి ముందుచూపుగా పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ అశోక్ పేర్కొన్నారు. కంటిచూపును కబళించే గ్లకోమా (నీటి కాసులు) గ్లకోమా వీక్ సందర్భముగా ఈసీఐఎల్ క్రాస్ రోడ్డులోని సోలిస్ ఆసుపత్రి యాజమాన్య బృందం, వైద్యులు అశోక్, ఆనంద్, నమ్రతలు గ్లకోమాపై ర్యాలీ, అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలలో అవగాహనా కల్పించారు. ఇందులో భాగంగా వైద్యులు మాట్లాడుతూ గ్లకోమా అనేది ఆప్టిక్ నరాలకి హాని కలిగించే వ్యాధి అని, ఆప్టిక్ నరాల దెబ్బతినడం వల్ల అంధత్వం ఏర్పడవచ్చని, వయస్సుతో పాటు గ్లకోమా ముప్పు పెరుగుతుందని, 40 ఏళ్ల పైబడిన వారిలో ఈ సమస్య ఎక్కువ వస్తుందని పేర్కొన్నారు. కోలుకోలేని దృష్టి నష్టానికి గ్లకోమా ప్రధాన కారణం ముందుగా గుర్తించడం వలన మరింత దృష్టి నష్టాన్ని నివారించవచ్చునని తెలిపారు.

## జాతీయ బంజారా మిషన్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ నూతన కమిటీ ఎన్నిక



జాతీయ బంజారా మిషన్ ఇండియా నూతన కమిటీ సభ్యులు

**సైదాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:** జాతీయ బంజారా మిషన్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం గ్రీన్‌పార్క్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. పాత కమిటీని రద్దు చేసి నూతన కమిటినీ ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా రాజేష్‌నాయక్, ప్రసాద్ నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిచ్యా నాయక్, బావాజి, రవి నాయక్, తులసిరామ్, సేవాలాల్, వెంకట్ రాథోడ్, లక్ష్మీభాయ్, దుర్గ భాయ్, మంగ్లీభాయ్, శ్రీదేవి, సుజాత, అలివేలు, సీమా రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత అరెస్టు అమానుష చర్య : చింతల రవికుమార్ గుప్తా

**వనస్థలిపురం, మార్చి 17 ప్రభాతవార్త:** కల్వకుంట్ల కవితను ఇడి అరెస్టు చేయడం అమానుష చర్య అని వనస్థలిపురం బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్త అన్నారు. గతంలో కూడా కవితపై ఎఫ్ఐఆర్‌లో పేరులేదని కేవలం ఎంక్వయిరీ చేసుకుని వెళ్లారని, కానీ ప్రస్తుతం ఎంక్వయిరీ పేరుతో వచ్చి అక్రమంగా అరెస్టు చేసి తీసుకెళ్లారని మండిపడ్డారు. మొదట ఎంక్వయిరీ మాత్రమే అని వచ్చిన వాళ్ళు తర్వాత అరెస్టు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికలు వస్తున్న సందర్భంగా కావాలని కవితను అరెస్టు చేశారని ఎంక్వయిరీకి వచ్చే ముందే తిరుగు ప్రయాణంలో కవిత పేరుపై టికెట్ బుక్‌చేసుకుని రావడంపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా వెంటనే కేంద్ర ప్రభుత్వం కుట్రపూరిత చర్యలు మానుకొని కవితను విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త రోడ్డుపైకి వచ్చి ధర్నా చేస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కవితను విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీనగర్ కాలనీకి రూ.25లక్షలు మంజూరు : ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఎంపిఆర్



నిధులు పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 17 ప్రభాతవార్త :** ఉప్పల్ శ్రీనగర్ కాలనీకి రూ.25లక్షల నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కాలనీ సంఘం నేతలకు నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గతంలో ఉప్పల్‌లో అధికార పార్టీ నేతలు ఉన్నా డివిజన్‌కు చేసిందేమి లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపిగా ఉప్పల్ సమస్యలపై ఎంతో అవగాహన ఉందని, నియోజకవర్గం సమస్యలపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. చిలుకానగర్ ముస్లిం, కురుమ, రెడ్డి స్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారని గుర్తు చేశారు. చాలా రోజులుగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే రూ.25లక్షలు నిధులు ఇచ్చి పనులు ప్రారంభిచాలని ఆదేశించారు. కాలనీలో ఎంతో కాలంగా ఉన్న సమస్యలను సిఎం వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుధీర్, బి.యాదయ్య,టి.బాల్‌రెడ్డి,చిట్టెం రాంరెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, కర్నె శ్రీనివాస్, వేణగోపాల్‌రెడ్డి, బ్రహ్మాచారి, చంద్రం, జగదీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల విజయం ఖాయం: చింతల



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న చింతల అరుణా సురేందర్ యాదవ్

**ఎల్.బి.నగర్, మార్చి 17 ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఘన విజయం సాధిస్తారని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని ఆదివారం నాగోల్‌లో ఎన్నికల ప్రచార ప్రధానికి కార్పొరేటర్ పూజ నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడోసారి మోడీ ప్రధానిని చేయడానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం బాలకృష్ణగౌడ్, సిద్దాల ఐలయ్య, పాల్వాయి సంజీవరెడ్డి, కేసిరెడ్డి పద్మా రెడ్డి, వస్పరి మల్లేష్, నరేందర్ సింగ్, రాముగౌడ్, మనోజ్ కుమార్, చరణ్‌సాగర్, గోపాల్‌శర్మ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా చల్లా నర్సింహారెడ్డి



నర్సింహారెడ్డిని అభినందిస్తున్న చప్పిడి సంతోష్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్‌లు

**సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర మన్‌గా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన చల్లా నర్సింహారెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌కమిటీ (డిసిసి) అధ్యక్షునిగా పని చేస్తూ పార్టీకి సేవలందిస్తున్న బాలాపూర్ మండలం జిల్లెలగూడ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డికి తొలిసారిగా కార్పొరేషన్ పదవి దక్కడం విశేషం. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని దాదాపు ముప్పయి సంవత్సరాలుగా పార్టీలో ఉంటున్న నర్సింహారెడ్డి సరూర్‌నగర్ మండల జడీ ప్టిసి సభ్యునిగా అంతకు ముందు జిల్లెలగూడ ఉప సర్పంచ్‌గా, పర స్న్ ఇంఛార్జిగా పని చేసి ప్రజలకు సేవలందించారు. పదేళ్ళ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయనకు కార్పొరేషన్ పదవి దక్కింది. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వ పెద్దలు, పార్టీ అధిష్ఠానవర్గం ఆయనను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర మన్‌గా నియమించింది.

**హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు.. చల్లాకు ఘన సన్మానం...** సీనియర్ కాంగ్రెస్ నేత, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిని కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా మంద మల్లమ్మ చౌరస్తాలోని డిసిసి కార్యాలయం వద్ద అదే విధంగా సంతోష్ నగర్ సమీపంలోని ఆయన నివాసం వద్ద సంబరాలు జరిపారు. కాగా అల్మాస్‌గూడకు చెందిన మాజీ పోలీస్ పటేల్, కాంగ్రెస్ నాయకుడు చప్పిడి సంతోష్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ కుంచ నాగేందర్‌గౌడ్ తదితరులు చల్లాను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజగోపురం నిర్మాణ నమూనా ఆవిష్కరణ



కాశీ విశ్వనాథ ఆలయ గోపుర నిర్మాణ నమూనాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నేరేడ్‌మెట్, మార్చి 17 ప్రభాతవార్త:** నేరేడ్‌మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ధ్వజ స్తంభం ముందు నిర్మించతలపెట్టిన రాజగోపురం నిర్మాణ ప్రాజెక్టును ఆదివారం లాంఛనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు జనగామ రాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఫ్లెక్సీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఇక్కడ దేవాలయం ఏర్పడి రానున్న సంవత్సరానికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆలయంముందు రాజగోపురం నిర్మాణం చేసేందుకు ఆలయ కమిటీ విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. దాదాపు 30 లక్షల రూపాయల భారీ వ్యయంతో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బిఎం వెంకట్రావు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల నమూనా రాజగోపురం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బి.ఎం. వెంకట్రావు, వైస్ చైర్మన్ జిఎం. రమేష్ ,ఆలయ అధ్యక్షుడు బి.ఎం. రాజారామ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. రాజు ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు, కార్యనిర్వాహణ కార్యదర్శులు బి.సువర్ణలక్ష్మి, జంగిలి శివకుమార్ ఆలయ సలహాదారులు సామల సత్యనారాయణ, కొత్తొంటి అశోక్ ,గంగాధరి కృష్ణ, ఈ గణేష్ ,ఎడ్ల శివకుమార్ తో పాటు శ్రీరామ మందిరం కమిటీ నిర్వాహకులు, మూడు గుళ్ల దేవాలయం కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంజనాపురి కాలనీ కమాన్ ప్రారంభం



కాలనీ కమాన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, మార్చి 17 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు అంజనపురి కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్చ్‌ను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కౌన్సిలర్లు, నాయకులతో కలిసి అంజనాపూరి కాలనీ కమాన్ ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరికి ముందర కమాన్ ఉండడం చాలా మంచిదని, ఇంటికి ప్రధాన ద్వారం ఎలాగో ఊరికి కమాన్ ఉండడం ఒకటేనన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోసిక ఐలయ్య, కౌన్సిలర్లు, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, రేవెల్లి హరిత యాదగిరి, మేతరి అనురాధ దర్శన్, బొక్క రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ (మామ) మేకం అంజయ్య, వెంక రెడ్డి,రాజుగౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీ విద్యాలయంలో రోబోటిక్ ఈవెంట్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పారిజాత: పక్కన తీగల విక్రంరెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 17 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ భారతీ విద్యాలయంలో ఆదివారం రోబోటిక్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి ఈవెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకుడు పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జయరాం, సరిత, అనందం తదితరులు పాల్గొన్నారు.

**బెల్ మౌంట్ స్కూల్ ప్రారంభం..** కాగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ గాయత్రీనగర్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటైన బెల్‌మౌంట్ స్కూల్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు స్కూల్‌ను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి, యెరెడ్ల రాజమణి అంజిరెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, నాయకుడు దీప్‌లాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం



ప్రధానికి స్వాగతం పలుకుతున్న కొత్తకాపు రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:** తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొనడానికి వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోదికి బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరంన రవీందర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణాలో బిజెపి 15 పార్లమెంటు స్థానాల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. 400 సీట్లతో మరోసారి నరేంద్రమోది నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రానుందన్నారు. దేశ ప్రజలంతా మోదికి అండగా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో కూడా బిజెపి అధికారంలోకి రానుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణిస్తుందని కొత్తకాపు రవీందర్‌రెడ్డి విమర్శించారు.

## సిఎం చిత్రపటానికి గంగపుత్రుల పాలాభిషేకం

**ఉప్పల్, మార్చి 17 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే బిసి కులాలకు సంబంధించిన ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గంగపుత్ర సంఘం సీనియర్ నేత తవిడబోయిన గిరిబాబు పేర్కొన్నారు. ఈ మేరకు గంగ పుత్ర కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షవ్యక్తం చేస్తూ రామంతాపూర్ బెస్త, గంగపుత్ర సంఘం, తెలంగాణ గంగపుత్ర సంఘంనేత తవిడబోయిన గిరిబాబు ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే బిసి కులాలకు తగిన న్యాయం జరిగిందని, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నేతలు పూస సత్తయ్య, వెంపటి సైదులు, చుక్కల సత్యనారాయణ, గుండు సాయిలు, మంగ రవి, గొంగిడి సుబ్రహ్మణ్యం, పి.సత్యనారాయణ, పెద్దపల్లి కృష్ణ, పబ్బు గణేష్, కాయ ఉపేందర్, అంబటి వెంకటేష్, సత్యనగర్ కృష్ణ, కాయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఎల్.బి.నగర్, మార్చి 17 ప్రభాతవార్త:** మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తపేట లయన్స్ క్లబ్ కార్యాలయంలో జిల్లా 320డిలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఆత్మీయ ఫౌండేషన్ అమెరికా వారి సహకారంతో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఈ సందర్భంగా బహుమతులు, సర్టిఫికేట్ లు అందజేసినట్లు లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ బి విజయ రంగా తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ చైర్మన్‌గా మల్‌రెడ్డి రాంరెడ్డి నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, డాక్టర్ రాగ్యానాయక్, రామావత్ శ్రీరాములునాయక్, నేనావత్ హనుమంతునాయక్, సపావత్ శ్రీకాంత్‌నాయక్‌లు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం. (తుర్కయంజాల్, ప్రభాతవార్త)